జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం13 మార్చి 2025
మార్చి | 2025 | పేజీలు : 7



## మార్చి 22న ఖాళీ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహణ

**-జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.వి. చంద్ర శేఖర్ రావు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మార్చి 22 న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మంలో గల ఉద్యోగాలకు నోటిఫికేషన్ నెం. 4/2024 ను 13 నవంబర్, 2024 న జారీ చేశామని, దాని ప్రకారం సంబంధిత ఉద్యోగాలకు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో మార్చి 22న ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేనో టైపిస్టు పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి ఉదయం 9.45 వరకు, టైపిస్ట్ కం అసిస్టెంట్ పరీక్ష ఉదయం 10.15 గంటల నుంచి ఉదయం 11.00 గంటల వరకు, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 12.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, రికార్డు అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు https://khammam.dcourts.gov.in వెబ్ సైట్ ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు







**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో మురుగు నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రణాళిక ప్రకారం క్రమ పద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

బుధవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ నందు అమృత్ 2.0 పథకంలో భాగంగా 249 కోట్ల 52 లక్షలతో మురుగు నీటి పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు సంబంధించిన వివరాలను పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్ వివరించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వరద వచ్చినప్పుడు చూసుకుందాం అని ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేసిన ఫలితంగా మున్నేరు వరదలు వచ్చాయని తెలిపారు. గత 100 సంవత్సరాల చరిత్ర చూసినా మున్నేరు నది అంత భారీ వరదలు రాలేదని అన్నారు. వరదల సమయంలో ప్రాణ నష్టం కల్గకుండా ప్రజలను కాపాడారని, వరదల తర్వాత ప్రతి ఇంటిని శుభ్రం చేసే వరకు సహాయ, సహకారాలు అందించారని తెలిపారు.గతంలో వచ్చిన పరిస్థితి మరోసారి ఖ్మం నగరానికి రాకూడదని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు కష్టాలు ఉన్నా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. కలెక్టర్ చెప్పిన విధంగా దేశంలో అత్యధికంగా పట్టణీకరణ జరుగుతుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు ప్రశాంతమైన ఖమ్మం నగరం తయారు చేస్తున్నామని, శాంతి భద్రతలు పకడ్బందీగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ న్యాయబద్ధమైన పద్ధతులలో తొలగించాలని మంత్రి మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద కలెక్టర్ ద్వారా సహాయం అందించాలని అన్నారు.ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ఇప్పటి నుండైనా ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. డ్రైనేజీ పనులను చివరి నుండి ప్రారంభించాలని, 9.5 కిలోమీటర్ల మేర డ్రైనేజీ పనులు చేపట్టామని, ప్రతి కిలో మీటర్ కు రెండు, మూడు యంత్రాలు పెట్టి పనులు కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. రాజీవ్ లింకు కెనాల్ ను 18 యంత్రాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, అదే స్ఫూర్తితో ఇక్కడ పని చేయాలని, 3 నెలల వ్యవధిలో వర్షాకాలం వచ్చే లోపు 9.5 కిలో మీటర్ల డ్రైనేజీ పనులు పూర్తి కావాలని అన్నారు. ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. రోడ్ల పైకి వేస్తున్న ర్యాంపులను కూడా పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. రైల్వే స్టేషన్, పొట్టి శ్రీరాములు రోడ్డు వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారని, ఆర్డిఓ కార్యాలయ రోడ్డు డివైడర్ తొలగిస్తేనే సంతోషించారని అన్నారు.ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. అధికారులను ఎక్కడ ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు గురి చేయవద్దని , పనలలో ఆటంకం కలిగించవద్దని అన్నారు. ప్రభుత్వ భూములలో జెండాలు పాతడం ఆపేయాలని, పేదలకు కలెక్టర్ ద్వారా అర్హత మేరకు భూ పంపిణీ చేస్తామని అన్నారు. రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని అన్నారు. క్రమపద్దతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఖమ్మం నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రికి ప్రతిపాదనలను సమర్పించామని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు ఉండకూడదని, పట్టణం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో ప్రజల మధ్య కష్ట పడితేనే ఫలితం లభిస్తుందని అన్నారు. మనకు ఉన్న పదవులు శాశ్వతం కాదని, మనం చేసిన పని మాత్రమే శాశ్వతంగా మిగిలిపోతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచంలో వచ్చే మార్పులపై మనం దృష్టి పెట్టాలని, రెండు సంవత్సరాల క్రితం దేశంలో పట్టణీకరణ కారణంగా అర్బన్ జనాభా పెరిగిందని అన్నారు. ఖమ్మం నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి తుమ్మలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న వసతులను ఉపయోగిస్తూ ఖమ్మం నగరంలో త్రాగునీరు వస్తుందా, పారిశుద్ధ్య పనులు రెగ్యులర్ గా జరుగుతున్నాయా, ప్రజల కష్టాలను తీర్చేందుకు అధికారులు ఫీల్డ్ లెవల్లో ఉన్నారా లేదా అని మంత్రి నిరంతరం సమీక్షిస్తూనే ఉంటారని కలెక్టర్ తెలిపారు. దూర దృష్టితో పనిచేస్తేనే ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు పేరు వస్తుందని అన్నారు. వరదల సమయంలో ప్రజలను కాపాడేందుకు పగలు, రాత్రి కష్టం చేశామని, రెండు రోజులలో నష్ట పరిహారం కూడా అందించామని అన్నారు. రాబోయే రోజులలో వరదలు వచ్చినప్పుడు నష్టాన్ని, వరద ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఢిల్లీ, ముంబై వంటి పెద్ద పట్టణాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉందని, ఖమ్మం లాంటి చిన్న నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వచ్చిందంటే మంత్రి కృషి ఎంతో ఉందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతాయని, ఆసుపత్రి బిల్లులు తగ్గుతాయని అన్నారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా వేగవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, కొంతకాలం మనకు కష్టం ఉన్నా భవిష్యత్తు తరాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో బాగు పడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా ఉన్న విధంగా భవిష్యత్తులో ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ద్వారా దేశంలోనే పెద్ద నగరాలతో మన ఖమ్మం పోటీ పడుతుందని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, డ్రైనేజీ, త్రాగునీరు, విద్య, పర్యాటకంగా అన్ని రకాలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల పనులు చేస్తున్నారని అన్నారు. గతంలో వరదల వల్ల వచ్చిన దుస్థితులు మరోసారి రాకుండా కాలువ పునరుద్ధరణ పనులు చేపట్టామని అన్నారు. రఘునాథపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి ఉగాది నాటికి పనులు పూర్తి చేసేలా మంత్రి తుమ్మల పర్యవేక్షిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ గత సంవత్సర కాలంలోనే ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రి తుమ్మల మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. కృష్ణా, గోదావరి నదులను సీతారామ ప్రాజెక్టు ద్వారా లింక్ చేసి ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు అందించిన భగీరధుడు తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. పూణే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పారిశుధ్యం మెరుగు పడిందని అన్నారు. ప్రజల సహకారంతో పూణే కంటే మెరుగ్గా ఖమ్మం నగరాన్ని అందంగా తయారు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇందులో తొమ్మిదిన్నర కిలో మీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్ లైన్, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను 250 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ఆక్రమణలను తొలగింపుకు సర్వే చేస్తున్నామని, ఆక్రమణల తొలగింపులో ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు చావా నారాయణ రావు, కమర్తపు మురళీ, ఆళ్ల నిరోష, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు పోలంపల్లిలో ఘనంగా వీరభద్ర స్వామి కళ్యాణం

**కారేపల్లి,మార్చి12, ప్రజా జ్యోతి:**



గిరిజన ప్రజలు ఆరాధ్య దైవంగా భావించే శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం రేపుశుక్రవారం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ పూజారి మూతి వీరభద్రం బుదవారం అన్నారు.సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి పంచాయతీ పరిధిలో వేంచేసియున్న శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవస్థానంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు శివ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడుతుందని ఆలయ పూజారి తెలిపారు.శుక్రవారం ఉదయం 8 గం10 నిమిషాలకు గణపతిపూజ, కలశస్థాపన, అఖండ దీపం రాత్రి 7 గం 9 నిమిషాలకు ఉత్తరాభాద్ర నక్షత్రాయుక్త కన్యా లగ్న పుష్కరాంశమున శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవము అనంతరం శనివారం సాయంత్రం 6 గం 50 నిమిషాలకు రథ సేవ, ఆదివారం ఉదయం 10 గం 26 నిమిషాలకు కుంకుమ పూజ, సాయంత్రం 3 గం 32 నిమిషాలకు బోనాలు, సాయంత్రం 6 గం 50 నిమిషాలకు అగ్నిగుండ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పూజారి మూతి వీరభద్రం కోరారు.

# నేడు ఘనంగా సంత వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**కారేపల్లి,మార్చి 11, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రంలోని సంత ప్రాంగణంలో గల శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణం నేడు గురువారం ఘనంగా నిర్వహించబడనని ఆలయ ఈవో నల్లమోతు శేషయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గురువారం ఉదయం ప్రత్యేక పూజలు ప్రారంభమై, పది గంటల 15 నిమిషాలకు కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు.తీర్ధ ప్రసాదాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.సాయంత్రం 6గంటలకు స్వామి వారిని పురవీధులలో ఊరేగిస్తారని,కన్నుల పండుగగా జరిగే స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని,స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన పేర్కొన్నారు.

# కళాశాల వార్షికోత్సవ సందర్భంగా మిస్ట్ లో క్రీడా పోటీలు

**సత్తుపల్లి మార్చి12 ప్రజా జ్యోతి.**



మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మిస్టు అటానమస్ ఇంజనీర్ ఇంజనీరింగ్ కళాశాలలో 24వ వార్షికోత్సవ సందర్భంగా,క్రీడా పోటీలను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ క్రీడా పోటీలకు విశిష్ట అతిథిగా కల్లూరు ఏసిపి రఘు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరం ఎక్కడైతే ఆరోగ్యంగా ఉంటుందో,అక్కడ మనసు ఆరోగ్యంగా ఉంటుందని దాన్ని పొందాలంటే పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు క్రీడలలో పాల్గొనాలని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు,క్రీడలతో కూడా ఒక గంట వ్యాయామంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. క్రీడలులలో పాల్గొనడం వలన పోలీసు ఉద్యోగాలు ఎస్ ఐ, కానిస్టేబుల్, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను సులువుగా సంపాదించుకోవచ్చు అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి,మంచిని గ్రహించి చెడును వదిలివేసి లక్ష్యాలతో ముందుకు అడిగేస్తే భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా ఉంటుందన్నారు. క్రీడల వలనే మన దేశానికి ఎన్నో మెడల్స్ వచ్చి భారతదేశాన్ని ఒక స్థాయిలో నిలబెట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణసిఐ కిరణ్,కల్లూరు ఎస్ ఐ కవిత, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ కొత్తూరు ప్రభాకర్ రావు, డైరెక్టర్ కొత్తూరు సత్యనారాయణ, డైరెక్టర్ ఏ బి శ్రీనివాసరావు ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ షాకీర్ హుస్సేన్,ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు,క్రీడ పోటీల కన్వీనర్ పి మారేశ్వరరావు,ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి,బిఈడి కళాశాల ప్రిన్సిపల్ ఎల్ వి ఆర్ దీక్షేయులు, అగ్రికల్చరల్ ప్రిన్సిపల్ అజయ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవే మార్గం..చేయూతలో ఆదర్శం..

# కృష్ణార్జున్ యూత్& కల్చరల్ అసోసియేషన్











**-.గ్రామ సమస్యలపై అలుపెరగని పోరాటం**

**-.ఆదుకునే సైన్యం**

**-.రక్తదానానికి క్షణాల్లో స్పందన**

**-.ఉత్తమ యువజన సంఘంగా అన్నింటి సేవలు**

**.-కరోనా సమయంలో విశిష్ట సేవలు**

తల్లాడ మండల పరిధిలోనే కాకుండా ఖమ్మం జిల్లా స్థాయిలో వివిధ వర్గాల సమస్యలపైన అత్యవసర పరిస్థితులలోరక్తం అవసరమైనా సంప్రదించడానికి, నిరుపేదలకు ఆర్థిక లేదా నిత్యవసరాలకు సాయంగా ఉండడానికి వారికి గుర్తొచ్చేది పాత పినపాక గ్రామానికి చెందిన కృష్ణార్జున్ యూత్& కల్చరల్ అసోసియేషన్. పాత పినపాక గ్రామంలో దంతెనపల్లి వెంకటేశ్వర్లు, ప్రమీల దంపతులకు ఒక మధ్య తరగతిలో పెద్ద కుమారుడుగా జన్మించిన కృష్ణార్జున్ రావు డిగ్రీ వరకు విద్యను అభ్యసించాడు. ఈ క్రమంలో సామాజిక సేవా దృక్పథంతో వైరా శారదా నర్సింగ్ హోం డాక్టర్ కోటయ్య ఆశీస్సులతో వైద్య వృత్తిని నేర్చుకుంటూ సమాజ సేవకు నడుం బిగించాడు. దానిలో భాగంగా కృష్ణార్జున్ యూత్&కల్చరల్ అసోసియేషన్ పేరుతో యువజన సంఘంగా గ్రామంలో ఉన్న యువతను ఏకం చేసుకుని 2009లో ఏర్పాటు చేశారు ఏర్పాటు చేసిన దగ్గర నుండి నిర్విరామంగా గ్రామంలో స్వచ్ఛంద సేవలు,పారిశుధ్య పనులు, తమ వంతుగా చేస్తూనే వివిధ వృత్తుల వారికి సరైన ఉపాధి కల్పించే మార్గాన్ని చూపెడుతున్నారు. కరోనా సమయంలో అత్యంత నిరుపేదలకు దాతల సహాయంతో నిత్యావసర వస్తువులు అందించడమే కాకుండా ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఇంటింటా ప్రచారం చేశారు వారి ఆధ్వర్యంలో ఉచితంగా మాస్కులు శానిటైజర్లు పంపిణీ చేసి ఆరోగ్య సలహాలు అందించారు అలాగే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్యానికి ఆర్థిక సహాయంతో పాటు వారు కోలుకునే వరకు నిత్యం పర్యవేక్షిస్తుంటారు వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీరుస్తున్నారు.ప్రతి సంక్రాంతికి ముగ్గులు పోటీలు మండల స్థాయిలో నిర్వహిస్తూ వారికి బహుమతులు అందించడమే కాకుండా అదే సమయంలో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం ఆనవాయితీచేసుకున్నారు.ఎన్నికల సమయంలో ఓటు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వేయాలని ఓటే వజ్రాయుధమని చాటి చెబుతూ కరపత్రాలతో ప్రచారం నిర్వహించి ఓటింగ్ పెంచడంలో తమవంతు పాత్రను పోషించారు. పేద విద్యార్థులకు నిరక్షరాస్య తల్లిదండ్రులకు గురుకులాల్లోచేరడానికి అవసరమైన సమాచారం అందిస్తూ వారికి కెరియర్ గైడెన్స్ ను ఎల్లవేళలా అందిస్తున్నారు. గ్రామ సమస్యల విషయంలో వివిధ ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతి పత్రాలను అందజేసి పరిష్కార దిశగా అడుగులు వేయడం మరో విశేషం జిల్లా స్థాయి లో, మండల స్థాయిలో, గ్రామ పరిధిలో వివిధ సేవలందిస్తున్న కృష్ణార్జున్ రావును అప్పటి జిల్లా యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో ఉత్తమ వాలంటీర్ గా గుర్తించి రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు జిట్టా బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అవార్డు ను ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు కృష్ణార్జున్ రావు దంతెనపల్లి, సభ్యులు ఎక్కిరాల పెదనానయ్య రామాంజనేయులు తేళ్లపుట్ట బబ్లూ, వెంకటనారాయణ , ఎక్కిరాల తిరుపతిరావు, కాంపాటి వీరయ్య, ఉద్ద గిరి కృష్ణ, మధు, నాగరాజు దంతెనపల్లి, తడకమళ్ళ శివ, ఎక్కిరాల ఉపేందర్ సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం పేదలకు అండగా ఉండటం ఎంతో ఆనందంగా ఉంటుందని మరిన్ని కార్యక్రమాలు చేయడం, సేవే మార్గంగా ఉండటం తమ లక్ష్యంగా చెబుతున్నారు.

# విద్యార్థులు ఒత్తిడిని తట్టుకుంటూ పరీక్షల భయాన్ని జయించాలి..

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**-చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది....**

**-పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు.**

**-పదవ తరగతి పరీక్షలకు సులువైన పద్దతులపై విద్యార్థులకు అవగాహన కలిపించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పదో తరగతి పరీక్ష ఫలితాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అని, ఉన్నత విద్య లక్ష్య సాధనకు దిక్సూచిగా నిలుస్తాయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. స్థానిక పాండురంగాపురం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కు అందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, స్కూల్ పరిసరాలను పరిశీలించారు. కొనసాగుతున్న పదవ తరగతి గదులను సందర్శించారు. కలెక్టర్ టీచర్ గా పలు అంశాలపై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జువాలజీ పాఠ్యాంశాల పై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటించారు. విద్యార్థులతో మమేకమై ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా? మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం, విద్యార్థుల కోసం తయారు చేసినటువంటి ప్రణాళిక, పరీక్షల సమయంలో ధైర్యంగా, ఒత్తిడి లేకుండా ఉండే పలు విషయాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని, మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి తర్వాత అనేక ఉన్నత కోర్సులు చేయాలని సూచించారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే భవిష్యత్తు మార్గాలు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పరీక్షలకు 10 రోజులే సమయం ఉన్నందున కాలాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలని, వెనుకబడిన విద్యార్థులుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు. ఆనతరం కలెక్టర్, స్కూల్ టీచర్ల లకు విద్యా బోధన, పరీక్షల పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు మంచి ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1,2,3 ఫలితాలను నిలిపి వేయాలి

**-ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్ మాదిగ డిమాండ్**




తిరుమలాయపాలెం, మార్చి 12, ప్రజా జ్యోతి :

ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫరీక్షా ఫలితాలను నిలిపివేయాలని తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ప్రతీ ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని అన్నారు. అప్పటి వరకు ఎటువంటి నియమాకులు చేపట్టొదని, అలా కాకుండా ముందుకు వెళితే కాంగ్రెస్ పార్టీ రాజకీయ మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. గ్రూప్ 1, 2, 3 ఫరీక్షా ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరై చింతిరాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని ఆగస్టు 1న అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1, 2, 3, హెచ్‌డబ్ల్యూఓ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపి వేయాలన్నారు. మూడవ రోజు జరిగే దీక్షలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గంట కృష్ణ, గుగ్గిళ్ళ అశోక్, స్వరో నాయకులు, రజక సంఘం మండల నాయకులు సిద్దుల వెంకన్న, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కొత్త బాలాజీరావు సంఘీభావం తెలుపడం జరిగినది. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి దర్గయ్య, కన్నెగంటి నాగయ్య, వశపొంగు మల్లయ్య, జీడి మధు, పడిశాల వెంకటేష్, కారుపాటి వెంకయ్య, నందిపాటి అంజయ్య, గొర్రెపాటి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా సామాగ్రి అందించిన ఆశా స్వచ్ఛంద సంస్థ



కల్లూరు మార్చి 12(ప్రజా జ్యోతి):

చంద్రుపట్ల హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ఆశా స్వచ్ఛంద సంస్థ తరఫున ఎగ్జామ్ పాడ్లు,పెన్నులు పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,కల్లూరు ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూము నరసింహారావు, రాయి నాగేశ్వరరావు, తిప్పారెడ్డి రామ నరసింహారావు కొమ్మినేని శ్రీను ఆముదాల శ్రీను, భారతి రాజా ,లింగనబోయిన నాగేశ్వరరావు నెల్లూరు జగదీష్, లింగనబోయిన వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కుసుమమ్మ ప్రేమ పవిత్రమైనది



కారేపల్లి, మార్చి 12, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో క్రిస్టియన్లకు సేవ చేయాలనే తలంపుతో తన సొంత ఖర్చులతో ప్రార్థన మందిరం నిర్మించి సేవలందించిన ప్రముఖ పాస్టర్ తన్నీరు పురుషోత్తం చౌదరి సతీమణి కుసుమమ్మ ఇటీవల మరణించారు. బుధవారం మాదారం గ్రామంలో గల ప్రార్థన మందిరంలో కుసుమమ్మ సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభలో పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ఈ ప్రాంత క్రిస్టియన్ల కొరకు 42 సంవత్సరాలు సేవాభావంతో ప్రార్థనలు చేసి ఎంతోమంది పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి కుసుమమ్మ ఆదుకోవడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఆమె ఆత్మ శాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇలాంటి దైవజనురాలును చూసి మనం ముందుకు నడవాలని ఆ ప్రేమ పలకరింపు నేటి క్రిస్టియన్లకు ఆదర్శం కావాలన్నారు. ఆమె లేని లోటు ఎవరు తీర్చలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాస్టర్ ఏఎంకే ప్రసాద్ చౌదరి, ప్రేమ్ సాగర్, డేవిడ్, లాజరస్ నాయక్, కుటుంబ సభ్యులు పురుషోత్తం చౌదరి, కుమారుడు మధుసూదన్ రావు-శ్రీలత క్రాంతి కుమార్ అనిల్ కుమార్ వెంకటేశ్వరరావు వసంత సుప్రియ కార్తీక్ మనవడు మనవరాలు శ్రీనివాసరావు కరుణ అజయ్ పాల్ అభిషేక్ కిషన్ లాల్ లాలు నాయక్ , ఎం ఏలియా ,డేవిడ్ రాజ్, ప్రేమ్ సాగర్, విలియం కేరి, లాజరస్ నాయక్, ఏసు, రామాచారి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఎలక్ట్రికల్ షాప్ దగ్ధం.

# 15 లక్షల ఆస్తి నష్టం



**తిరుమలాయపాలెం, మార్చి 12, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలోని ఎలక్ట్రికల్ షాపులో ప్రమాదపుశాత్తు మంటలు చెలరేగి షాప్ లో ఉన్న మెటీరియల్ దగ్ధమైంది. బుధవారం మధ్యాహ్నం సమయంలో శ్రీరామ ఎలక్ట్రికల్ షాప్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఎలక్ట్రికల్ షాప్ లో మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్ జరిగిన రూమ్ లోనే నివాసం ఉండటంతో ఇంట్లో ఉన్న మెటీరియల్ తో పాటు దుకాణంలో ప్లాస్టిక్ మెటీరియల్ కూలర్లు, మిక్సీలు, ఫ్యాన్లు, పైపులు ఎలక్ట్రికల్ వైర్స్ ఉండటంతో మంటల తీవ్రత పెరిగింది. పక్కనే ఉన్న ఇండ్లలోకి మంటలు వ్యాపించకుండా స్థానికులు భయభ్రాంతులకు గురవడంతో మంటలు ఆర్పేందుకు విఫలయత్నం చేశారు. ఘటన జరిగిన అర్ధగంట తర్వాత చేరుకున్న ఫైర్ ఇంజన్ మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే పూర్తిగా మెటీరియల్ దగ్ధం అవడంతో అప్పు తెచ్చి నిర్వహించుకున్న షాప్ ఇలా జరగటంతో రోడ్డున పడ్డామని షాప్ యజమాని, బొల్లి కొండ రాంబాబు వారి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. సుమారు 15 లక్షల వరకు నష్టపోయినట్టు షాప్ నిర్వాహకుడు తెలిపాడు.

## దశదినము కర్మకు హాజరైన మంత్రి తుమ్మల



**కల్లూరు మార్చి 12(ప్రజా జ్యోతి):**

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని యుపిఎస్ రోడ్ లో లక్కినేని వెంకటరామ ప్రసాద్ (రిటైర్డ్ హెడ్మాస్టర్),లక్కినేని కిషోర్ కుమార్ (అడిషనల్ కలెక్టర్ నిర్మల్ జిల్లా) మాతృమూర్తి లక్కినేని శాంతమ్మ దశదిన కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్న రామకృష్ణ జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# బస్ డిపో రోడ్ నందు నూతనంగా హాట్ స్పాట్ కేఫ్ (హొటల్) ను ప్రారంభించిన కాంగ్రెస్ యువ నాయకులు డా.తుమ్మల యుగంధర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం జిల్లా 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ ఆధ్వర్యంలో 44వ డివిజన్ మైనార్టీ కాంగ్రెస్ నాయకురాలు షేక్ చాంద్ బేగం అల్లుడు షేక్ జానీ నూతనంగా ఏర్పాటు చేసుకున్న హాట్ స్పాట్ కేఫ్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు యువ నాయకులు డా.తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హాట్ స్పాట్ ప్రొప్రైటర్ షేక్ జానీ మరియు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ లో పాల్గొని ఉపవాసం ఉన్న మైనార్టీ పెద్దలను, సోదరులను అలింగనం చేసుకుని ఒక్కపొద్దు విడిపించిన యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్స్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, ఎండి ఆశ్రీప్ ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు) బాణాల లక్ష్మణ్, గుడవర్తి శీను, ఎక్స్ మేయర్ పాపలాల్ సిపిఎం పార్టీ నాయకులు షేక్ హుస్సేన్ మరియు 44వ డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గుడిపూడి జగదీష్ మరియు హాట్ స్పాట్ యాజమాన్యం తుమ్మల యుగేందర్ కి మరియు వచ్చిన కార్పొరేటర్స్ అందరికీ గౌరవంగా శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కేఫ్ ను పనులు మొదలుపెట్టిన దగ్గర నుండి ఇవాల్టి దాకా దగ్గరుండి ఇప్పటివరకు అన్ని పనులను చూసుకొని మాకు ఇంత మంచి సెంటర్ లో బిజినెస్ చేసుకోవడానికి కారకులైన మా 44వ డివిజన్ యంగ్ డైనమిక్ లీడర్ గుడిపూడి జగదీష్ కి శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాగా వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి







**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-కొనుగోలుదారుల రద్దీ దృష్టా మరిన్ని వసతులు ఏర్పాటు**
**-పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా ప్రణాళిక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా సందర్శించారు. కూరగాయలు అమ్మే షెడ్ లు, స్టాల్స్, తోపుడుబండ్లను చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరిగి కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల వ్యాపారులతో కలెక్టర్ ముచ్చటించారు. సమస్యలు ఏమైనా ఉన్నయా, ఇంకా ఏలాంటి వసతులు అవసరం ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని చెప్పారు. లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని అన్నారు. వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను చెప్పారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులను పంపించి ప్రతిపాదనలు సిద్ధం చేయించి, పనులు చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు.

# పొంగులేటి, బట్టి విక్రమార్క ఇచ్చిన హామీని నెరవేర్చాలి




## -బచ్చోడు గ్రామాన్ని నూతన మండలం చేస్తామన్న హామీని అసెంబ్లీ సమావేశాలలో అమలు చేయాలి,
## -బచ్చోడు మండల సాధన కమిటీ డిమాండ్

**తిరుమలాయపాలెం, మార్చి 12, ప్రజా జ్యోతి :**

బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రం చేస్తానని 2021 లో సీఎల్పీ లీడర్ గా ఉన్న ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, 2023 ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థిగా పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటగా 6 నెలలోపే ప్రజలకి సౌకర్యంగా ఉండే బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వారిద్దరు కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రి పదవులు బాధ్యతలు ఉన్నటువంటి వారు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బచ్చోడు గ్రామాన్ని మండలం చేయాలని అఖిలపక్ష నాయకులు నిమ్మల నర్సిరెడ్డి కోరారు. మంగళవారం బచ్చోడు గ్రామ సంతలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పడ్డ తర్వాత కొత్త జిల్లాలు, కొత్త రెవిన్యూ డివిజన్లు, కొత్త మండలాలు ప్రజలకు అనుకూలంగా చేశారని. కానీ బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రం చేస్తానని 2024 డిసెంబర్ 12వ తారీఖున అభివృద్ధి పనులకు శంకుస్థాపన బచ్చోడు గ్రామం వచ్చినప్పుడు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి బచ్చోడు గ్రామాన్ని మండలం చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలు చేయలేదని కాంగ్రెస్ కనుక కొత్త మండల ప్రతిపాదన వస్తే మొదటిగా బచ్చోడే మండలంలో చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారని నరసింహారెడ్డి అన్నారు. 18 గ్రామపంచాయతీ తీర్మానాలు. 8 ఎంపీటీసీ సభ్యుల తీర్మానాలతో కూడిన వినతి పత్రాలను వివిధ రూపాలలో మంత్రులకు, ప్రభుత్వ అధికారులకు అందజేయడం జరిగిందని అన్నారు. బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయకపోతే రాబోవు రోజుల్లో ఆమరణ నిరాహార దీక్షలకు ప్రాణ త్యాగాలు కూడా వెనకాడే ప్రసక్తి లేదని, 12 మార్చి 27 వరకు జరిగే అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం చేయించాలని తిమ్మిడి హనుమంతరావు అన్నారు. బచ్చోళ్లో సంత పెట్టడం వల్ల చుట్టూ 25 గ్రామాల ప్రజలు వ్యాపారరీత్యా అన్ని రకాలుగా అందుబాటులో ఉందని ప్రజలు చెప్పుకుంటున్నారని ఇంకా బచ్చోడు గ్రామాన్ని మండలం చేస్తే అందరికి సెంటర్ గా ఉంటుంది, ప్రయాణాలకు కూడా అన్ని విధాలుగా చుట్టుపక్కల గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష సంఘాల నాయకులు జక్కుల యాదగిరి, తాటికొండ అనంత చారి, ఎన్నబోయిన వెంకటరమణ, కోడి ఎలమంచి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నీరుడు రమేష్, గుజ్జ రామకృష్ణ, దారమల శ్రీరాములు, నిమ్మర బోయిన రాములు, అంగిరేకుల రమణ, గొర్రెపాటి సాలయ్య, ఆరెంపల వెంకన్న, గుజ్జ రాంబాబు, ఆమంచి హనుమంతరావు, గొర్రెపాటి రామచంద్రు, గొర్రెపాటి సైదులు, గొర్రెపాటి రామచంద్రు, చింతల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మేడిదేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బండ్ల సురేష్ కుటుంబాన్ని

## -పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ




**తిరుమలాయపాలెం, మార్చి 12, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం మండలం మేడిదేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బండ్ల సురేష్ మాతృమూర్తి కొన్ని రోజుల క్రితం పరంధించినారు ఈ విషయం తెలుసుకున్న కందాల మంగళవారం బండ్ల సురేష్ ఇంటికి వెళ్లి వారి తల్లి చిత్రపటానికి పూలతో సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి అండగా ఉంటానని కందాల ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్కినేని శాంతమ్మ కునివాళులు అర్పించిన జర్నలిస్టులు

**కూసుమంచి మార్చి 12 ప్రజా జ్యోతి**

గతంలో కూసుమంచి మండలంలో తహసీల్దార్ గా పని చేసిన లక్కినేని కిషోర్ కుమార్ (ప్రస్తుతం అదనపు కలెక్టర్) వారి అమ్మ లక్కినేని శాంతమ్మ ఇటీవలే స్వర్గస్థులైయ్యారు. వారి అమ్మ దశదిన కార్యక్రమం బుధవారం కల్లూరు మండలంలో జరిగింది. కూసుమంచి మండలం జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరుకు వెళ్ళి లక్కినేని కిషోర్ కుమార్ నివాసంలో జరిగిన దశదిన కార్యక్రమంకు హాజరై శాంతమ్మకు నివాళులు అర్పించారు. లక్కినేని కిషోర్ కుమార్, వారి సోదరులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకన్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి, కూసుమంచి



జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, మాతంగి భార్గవ్, వడ్డెబోయిన వెంకయ్య, మెడవరపు రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి సబ్ జైల్ ను సందర్శించిన డీఐజీ



**సత్తుపల్లి మార్చి12 ప్రజా జ్యోతి.**

పట్టణం లోని సబ్ జైల్ నుంచి అండర్ ట్రయల్ ఖైది పరారైన సంఘటన పై వరంగల్ రేంజ్ జైళ్ళ శాఖ డిఐజి ఎం సంపత్ స్థానిక సత్తుపల్లి సబ్ జైల్ ను బుదవారం సందర్శించారు. ఈ సంఘటన పై ఆయన ఖైదీ ని విచారించారు. రిమాండ్ ఖైదీ ఏలా తప్పించుకున్నాడు, ఇందులో ఎవరి నిర్లక్ష్యం ఉంది అనే అంశాలపై ఆరా తీస్తూ, జైల్లో ఉన్న నిఘా వ్యవస్థను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. సబ్ జైలులో కలియ తిరిగి సబ్ జైలు గోడకు ఆనుకుని ఉన్న చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఈ సంఘటనపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉమ్మడి ఖమ్మం జిల్లా సబ్ జైళ్ళ శాఖ అధికారి జి వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ ఎస్ ప్రవీణ్, సబ్ జైలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.